## పౌష్టికాహారం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజేశ్వర్ గౌడ్

దస్తురాబాద్, డిసెంబర్ 15: అంగన్‌వాడీ కేంద్రంలో చి న్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ గౌడ్ అన్నారు. మండ లంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశా లలు, వరి కొనుగోలు కేంద్రాలు, నర్సరీలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నా రులకు ఆట పాటలతో కూడిన పూర్వ విద్యను అందించా లన్నారు. వరి కొనుగోలు కేంద్రంలో జాప్యం లేకుండా ధాన్యాన్ని తూకం వేసే పనులను ముమ్మరం చేయాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందా లని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న పనులు

బాసర, డిసెంబర్ 15 : బాసర వద్ద గోదావరి లిఫ్ట్ ఇరిగే షన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇరిగేషన్ కమిటీ నిర్వాహకులు శుక్రవారం జేసీబీతో సాయంతో కాలువ గుండా మట్టిని తొలగించారు. రైతుల పంటలకు దీని నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీశ్‌రావు, బాసర రైతులు శంకర్, సాయినాథ్, తదితరులున్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులను వివరాలు అడుగుతున్న ప్రత్యేకాధికారి సుదర్శన్

ముథోల్, డిసెంబర్ 15 : విద్యార్థులకు నాణ్యమైన భోజ నాన్ని అందించాలని ముథోల్ మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ అధికారులకు సూచించారు. మండలం లోని మచ్కల్, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. వడ్డించే భోజ నాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీ లించి, నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజే శారు. ఈయన వెంట ఎంపీడీవో సురేశ్ బాబు, పంచాయతీ కార్యదర్శి సలావుద్దీన్ తదితరులు ఉన్నారు.

## దుప్పట్ల పంపిణీ

పెంబి, డిసెంబర్ 15 : శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవాల సందర్భంగా పెంబి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన యాపల్‌గూడ, అక్కొనిమడ, పెంబితండా గ్రామాల వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు భీమ్‌సింగ్, సభ్యులు హరిచందర్ రెడ్డి, బాలగంగాధర్, చింతపండు సత్తయ్య, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి సాయం

దస్తురాబాద్, డిసెంబర్ 15 : మండల కేంద్రానికి చెందిన సింధం మొగిలి-సునీత కొడుకు నాగ చైతన్య ఇటీవల విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దవాఖానలో చికిత్స పొందు తుండగా, మండల కేంద్రానికి వర్థిల్లి మల్లేశ్ రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కాగా, దాతలు ఆర్థికసాయం చేయాలని బాలుడి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

■ బీఆర్ఎస్ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్

ఇంద్రవెల్లి, డిసెంబర్15 : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని, మానసికోల్లాసం లభిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధనోరా(బీ) గ్రామంలో నూతనంగా నిర్మించిన ఖండోబా ఆలయ ప్రారంభోత్సవం తోపాటు ఖండోబా దేవత నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఖండోబా దేవతను దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలతోపాటు ఆధ్యాత్మిక బోధనలు ఏర్పాటు చేయడంతో ప్రజల్లో మానసికోల్లాం ఉంటుందన్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా..**

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్త



ఖండోబా ఆలయంలో పూజలు చేస్తున్న భూక్యా జాన్సన్

లతో జాన్సన్ నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన గెలుపు కోసం ఎన్ని కల్లో పని చేసిన ప్రతి ఒక్కరికీ ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కలిసి కట్టుగా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటలు చేస్తూ ప్రజల్లోకి వెళ్లామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# నర్సరీ పనుల్లో జాప్యం చేస్తే చర్యలు



పనులను పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం, డిసెంబర్ 15 : ఉపాధి హామీలో భాగంగా వచ్చే ఏడాది కోసం నర్సరీల్లో మొక్కలను అనుకున్న స్థాయిలో పెంచాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని డీఆర్డీవో విజయ లక్ష్మీ అన్నారు. మండలంలోని కడెంపెద్దూర్, కన్నాపూర్, పాండ్వాపూర్, నవాబుపేట గ్రామాల్లోని నర్సరీలను శుక్ర వారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ సిబ్బం దితో మాట్లాడిన ఆమె, అక్కడి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, గన్నీ సంచులతో పాటు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చూడాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈజీఎస్ సాంకేతిక, క్షేత్ర సహాయకు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 28 గ్రామ పంచా యతీల పరిధిలోని ప్రతి పంచాయతీలో వచ్చే ఏడాదికి గానూ నర్సరీలను సిద్ధం చేయాలని, ఈ వారంలోగా విత్తనాలు నాటేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీవో జయదేవ్, ఏపీఎం రాజారాం, ఎంపీవో ఉపేందర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు, తది తరులున్నారు.

## గణితశాస్త్ర పోటీల్లో ప్రతిభ

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 15 : విద్యార్థులు గణితంలో మెళకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పీజీ హెచ్ఎం సంధ్యా రాణి సూచించారు. జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి సూచ నల మేరకు టీఎంఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో మండలస్థాయి గణితశాస్త్ర ప్రతిభా పోటీలునిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీల్లో ఇంగ్లిష్ మీడియం నుంచి స్వాతి, వశిష్ట, రమ్య, తెలుగు మీడియం నుంచి సాయి కీర్తన, దిలీప్, వైష్ణవి జిల్లాస్థాయి గణిత శాస్త్ర ప్రతిభా పోటీలకు ఎంపిక య్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాడీ శ్రీని వాస్, మమత, మౌనిక, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుంటాల, డిసెంబర్ 15 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో విద్యార్థులు ఆర్ బలిరాం శవాధ్రితిక, కృష్ణవేణి, ఆర్ రాణి, శోభ, మనీష ప్రతిభ చూపినట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యుడు సగ్గం గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సాహెబ్ రావు, శ్రీనివాస చారి, సంధ్యా రాణి, గంగయ్య, ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరవధిక సమ్మె

భైంసా, డిసెంబర్ 15 : తమ సమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ భైంసా పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట జీడీఎస్‌ల నిరవధిక సమ్మె కొనసాగుతున్నది. శుక్రవారం నాల్గోరోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 8 గంటల పని, పింఛన్‌తో సహా అన్ని ప్రయో జనాలకు మంజూరు చేయాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 ఏండ్ల సర్వీసులు, అదనపు ఇంక్రి మెంట్లు మంజూరు చేసి, ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలకు పెంచాలని కోరారు. గ్రాడ్యుటీ రూ.5 లక్షలకు పెంచాలని, జీడీఎస్, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్





సమ్మె చేస్తున్న జీడీఎస్‌లు

చేశారు. ఈ నిరవధిక సమ్మెలో అధ్యక్షుడు రవి కుమార్, అమృత్, గోవింద్ రావు, అశోక్, మహేశ్, సుభాష్, రాజేశ్వర్, బీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



◄ మాట్లాడుతున్న న్యాయమూర్తి దేవేంద్ర బాబు

## రాజీతోనే ప్రశాంత జీవనం

భైంసా, డిసెంబర్ 15 : కేసుల రాజీతోనే ప్రశాంతమైన జీవనం లభిస్తుందని భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు అన్నారు. డివిజన్ పోలీసులతో శుక్రవారం సమావేశం నిర్వ హించారు. ఈ నెల 30న నిర్వహించే లోక్ అదాలత్‌ను విజ యవంతం చేయాలన్నారు. ఇందులో సీఐలు ఎల్ శ్రీను, వినోద్, నైలు, ఏపీపీ అరుణ కుమారి, పోలీసులు ఉన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

దస్తురాబాద్, డిసెంబర్ 15 : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల పంచాయతీ అధికారి పీ అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని భూత్కూర్ గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లు, తదితరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్లు, డ్రైనేజీలను పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. ఎరువులను తయారు చేసి మొక్కలకు అందించాలని తెలిపారు. నర్సరీ పనులను వేగ వంతం చేసి, విత్తనాలను పెట్టే పనులను ముమ్మరం చేయా లని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనిల్ తదితరులున్నారు.

## 'ఉపాధి' వినియోగించుకోవాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి

దస్తురాబాద్, డిసెంబర్ 15 : ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి సూచించారు. మండలంలోని ఆకొండపేటలో ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కూలీల మస్ట ర్లను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూలీల సంఖ్య పెంచాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పనికి తగ్గ కూలి చెల్లించా లని సూచించారు. అర్హులైన వారికి జాబ్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులు ఉపాధి హామీ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కూలీలు పనిచేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి దేవేందర్, కూలీలు తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించాలి

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 15 : అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని సీడీపీవో సరిత ఆదేశించారు. ఖానాపూర్ మండలం దిలావర్‌పూర్, గోసంపల్లె, కొత్తపేట్, గోడలపంపు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సూపర్‌వై జర్ శ్రీలతతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు మెనూ ప్రకారం ఒక పూట భోజ నంతో పాటు ఉదయం 10 గంటలకు కోడి గుడ్డు అందించా లని సూచించారు. అనంతరం ఆయా కేంద్రాల్లోని రికార్డు లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రిజిష్టర్లను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

పెంబి, డిసెంబర్ 15 : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హెల్త్ అసిస్టెంట్ కుసుమ మురళి సూచించారు. పెంబి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని చింతగూడెం గ్రామంలో గురువారం రాత్రి, అంకెన గ్రామంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులపై వైద్య పరీక్షలు చేశారు. వ్యాధులు సోకిన వారికి సూచనలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేశ్, రమణా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 15 : అమూల్య ఐకేర్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర సహాయ వైద్యుడు వై భీంరావ్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 10 మందిని ఉచిత ఆపరేషన్ కోసం ఆర్మూర్‌లోని కంటి దవాఖానకు శుక్రవారం ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటస్వామి, సుదర్శన్, గంగాధర్, ఇర్ఫాన్, సందీప్, మంజుల తదిత రులు పాల్గొన్నారు.